ప్రమాదవశాత్తు కాలు జారి పడి ఒకరి మృతి

సిరికొండ, నవంబర్ 5: కాలు జారి పడి వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. ఘటనకు సంబంధించిన వివరాలను ఎస్సై రాము మంగళవారం తెలిపారు. సిరికొండకు చెందిన మందముల జీవన్ స్నానం చేసేందుకు బాత్ రూమ్‌కు వెళ్లి కాలుజారి పడ్డాడు. తలకు తీవ్ర గాయాలై మృతిచెందాడు. మృతుడి తల్లి సువర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

విద్యుత్ సమస్యలపై నాలుగు ఫిర్యాదులు

కంఠేశ్వర్, నవంబర్ 5: జిల్లా కేంద్రంలోని ఆర్యనగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని 3వ టౌన్ సబ్‌డివిజన్ పరిధిలో చైర్మన్ ఎరుకల నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. వినియోగదారుల నుంచి నాలుగు ఫిర్యాదులు వచ్చాయని,వాటిని త్వరలో పరిష్కరిస్తామని చైర్మన్ తెలిపారు. 3వ టౌన్ ఏడీఈ వీరేశం, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

వినాయక్‌నగర్, నవంబర్ 5: నగరంలోని వినాయక్‌నగర్‌లో సోమవారం సాయంత్రం నడుచుకుంటూ వెళ్తున్న దయానంద్‌ను వెనుకనుంచి బైక్‌పై వచ్చిన పోకీరిలు ఢీకొట్టి వెళ్లిపోయారు. గాయాలైన అతడిని కుటుంబీకులు ప్రైవేటు దవాఖానకు తరలించారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బాధితుడి కుమారుడు సుధీర్ ఫోర్త్ టౌన్ పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

ఫార్మసీలో చోరీ : రూ.ఐదు లక్షల నగదు అపహరణ

వినాయక్‌నగర్, నవంబర్ 5: నగర నడిబొడ్డులో ఉన్న ఓ ఫార్మసీలో సోమవారం రాత్రి భారీ చోరీ జరిగింది. నగరంలోని సరస్వతీనగర్‌లో ఉన్న విరణ్య ఫార్మసీ వద్దకు బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు షట్టర్‌ను ధ్వంసం చేసి లోనికి చొరబడ్డారు. కౌంటర్‌లో ఉన్న రూ.ఐదు లక్షల నగదుతోపాటు షాపులోని సీసీ కెమెరాల హార్డ్ డిస్క్‌కు అపహరించుకుపోయారు. మంగళవారం ఉదయం గమనించిన ఫార్మసీ యజమానులు పోలీసులకు సమాచారం అందించారు. వన్‌టౌన్ ఎస్సై-2 మొగులయ్య ఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీమ్ ద్వారా ఆధారాలు సేకరించారు. ఫార్మసీ క్యాషియర్ గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. ఫార్మసీ సమీపంలో ఉన్న సీసీ కెమెరాల్లో నిందితుల ఆనవాళ్లు గుర్తించామని, గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్సై వివరించారు.

ఒకరి రిమాండ్

రుద్రూర్, నవంబర్ 5: మండలంలోని బొప్పాపూర్ గ్రామానికి చెంది ముజీబ్‌ను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. తనను ప్రేమించి, గర్భవతిని చేసిన ముజీబ్ పెళ్లిచేసుకోకుండా తప్పించుకు తిరుగుతున్నాడని అతడి ఇంటి ఎదుట అక్టోబర్ 30న ధర్నాకు దిగి, పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు అతడిని మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

బీమాపై అవగాహన

కంఠేశ్వర్, నవంబర్ 5: జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో స్త్రీనిధి లోన్ బీమా, ప్రమాద బీమాపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐకేపీ ఎంపీఎంలు, సీసీలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఆర్డీవో సాయాగౌడ్, అడిషనల్ డీఆర్డీవో రవీందర్, జోనల్ మేనేజర్ రవికుమార్, ఆర్ఎం రాందాస్, డీపీఎం, ఏపీఎంలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సిర్నాపల్లి విద్యార్థులు

డిచ్‌పల్లి/ ఇందల్వాయి, నవంబర్ 5: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అండర్-14, 17 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సిర్నాపల్లి విద్యార్థులు ఎంపికయ్యారని పీడీ రాజ్‌కుమార్ మంగళవారం తెలిపారు. అండర్-17 విభాగంలో శ్రీనివాస్, వీరేశ్, అండర్-14 విభాగంలో సాయికిరణ్, శ్రీరామ్, భవ్యశ్రీ ఎంపికయ్యారని పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని మాదాపూర్‌లో ఈనెల 7 నుంచి 10వ తేదీ వరకు వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో వారు పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులను ఎంఈవో శ్రీధర్, ఇన్‌చార్జి హెచ్ఎం నాగరాజు, వీడీసీ చైర్మన్ అశోక్ తదితరులు అభినందించారు.

అక్రమ నిర్మాణాలను తొలగించాలి

అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

వినాయక్‌నగర్, నవంబర్ 5: నగరంలో ట్రాఫిక్ సమస్యపై అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్, ట్రాఫిక్ ఏసీపీ నారాయణ తదితరులు పాల్గొన్నారు. వీధి వ్యాపారులకు రైతుబజార్‌లో స్టాళ్లను కేటాయించాలన్నారు. నగరంలో అక్రమ నిర్మాణాలను తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్షలో ట్రాఫిక్ సీఐ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండ్లికి వరం 'కల్యాణలక్ష్మి'

రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సారంగాపూర్, నవంబర్ 5: కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు ఒక వరమని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో మంజూరైన మొత్తం 86 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులతోపాటు 98 బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌గౌడ్, ఎల్లయ్య, శ్రీనివాస్‌గౌడ్, సుదర్శన్, కొర్వ గంగాధర్, రాజేంద్రప్రసాద్, శ్రీధర్, రాజలింగం, అధికారులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాల కోసం రోడ్డెక్కిన విద్యార్థులు

రుద్రూర్, నవంబర్ 5: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని కోరుతూ విద్యార్థులు రోడ్డెక్కారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో వర్నిలో మంగళవారం ర్యాలీ తీసిన అనంతరం నేతాజీ సుభాష్‌చంద్రబోస్ చౌక్‌లో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వర్ని, బోధన్ నగర క్యాదర్శులు ప్రవీణ్, కునాల్ సంజయ్, జగదీశ్, దత్తు, అనిల్, ప్రభు, పవన్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

వర్నిలో రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

'గీతా' పోటీల కరపత్రాల ఆవిష్కరణ

సుభాష్‌నగర్, నవంబర్ 5 : విద్యార్థుల్లో ధార్మిక చింతన, భక్తి వికాసాన్ని పెంపొందించడానికి శ్రీబాలాజీ సత్సంగం నిరంతరం కృషి చేస్తుందని సత్సంగం వ్యవస్థాపకుడు కృష్ణ కుమార్ గుప్తా అన్నారు. నగరంలోని గీతాభవనంలో జిల్లా స్థాయి భగవద్గీత పోటీల కరపత్రాలను మంగళవారం విడుదలచేసి మాట్లాడారు. విద్యార్థులకు 17వ అధ్యాయం శ్రద్ధాత్రయ విభాగ యోగంలోని శ్లోకాల పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 7న నందిపేట అక్షర ఉన్నత పాఠశాల, 8న వర్నిచౌరస్తాలోని వీఎన్ఆర్ పాఠశాల, 11న చింతకుంట నలంద విద్యానిలయం, 12న రెంజల్ విశ్వ జ్యోతి పాఠశాల, 13న వెల్మల్ శ్రీశారద విద్యానికేతన్ పాఠశాలల్లో పోటీలు ఉంటాయని వివరించారు.

శాస్త్రీయ విద్య కోసం పోరాడాలి

ఖలీల్‌వాడి, నవంబర్ 5: శాస్త్రీయ విద్య కోసం, కాషాయికరణకు వ్యతిరేకంగా పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభను మంగళవారం గిరిరాజ్ కళాశాలలో నిర్వహించారు. పీడీఎస్‌యూ గిరిరాజ్ కళాశాల శాఖ కార్యదర్శి నసీర్ అధ్యక్షత వహించిన ఈ సభలో ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవీందర్, ఎం.సుధాకర్ మాట్లాడారు. శాస్త్రీయ విద్యా సాధన కోసం పోరాడాల్సిన అవసరం ఉన్నదన్నారు. కార్యక్రమంలో నాయకులు కర్క గణేశ్, అనిల్‌కుమార్, నాగేష్, మంగ, మమత, అర్చన, భాను, సోను, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

గడువును పొడిగించాలి

ఖలీల్‌వాడి, నవంబర్ 5: మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు సంబంధించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుకు గడువును పొడిగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ కోరారు. నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు నమోదు ప్రక్రియ నేడు(బుధవారం)తో ముగుస్తుందని, దానిని నవంబర్ చివరి వరకు పొడిగించాలని అన్నారు. విలేకరుల సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి ఓమయ్య, నాయకులు రఘురాం, హన్మాండ్లు పాల్గొన్నారు.

50ఫీట్లతో రోడ్డు వెడల్పు

కొలతలు సేకరిస్తున్న ఆర్అండ్‌బీ అధికారులు

రుద్రూర్, నవంబర్ 5: రుద్రూర్‌లో రోడ్డు మధ్యలో నుంచి 50ఫీట్లతో రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్నట్లు ఆర్అండ్‌బీ అధికారులు తెలిపారు. ఎల్లారెడ్డి నుంచి చేపడుతున్న జాతీయ రహదారి పనుల్లో భాగంగా రుద్రూర్‌లో రోడ్డు మధ్యలో నుంచి బౌండరీని ఆర్అండ్‌బీ అధికారులు గుర్తించారు. 50ఫీట్ల దూరం వరకు ఉన్న వ్యాపార సముదాయాలు, ఇండ్లను తొలగించాలని యజమానులకు సూచించారు.

సౌకర్యాలు కల్పించాలి

రుద్రూర్, నవంబర్ 5: సమస్యలు, నిరసనలను తెలియజేసే ధర్నా చౌక్ వద్ద సౌకర్యాలు కల్పించాలని సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నెసాబ్ డిమాండ్ చేశారు. రుద్రూర్‌లో మంగళవారం ఆయన మాట్లాడారు. నిజామాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద తాగు నీటి సౌకర్యం, మహిళలకు వాష్‌రూమ్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బేటీ బచావో, బేటీ పడావో అనే నినాదానికే పరిమితం అవుతున్నాయని విమర్శించారు.

పశువులకు టీకాలు

పోతంగల్, నవంబర్ 5: మండలంలోని సుంకిని గ్రామంలో పశువులకు మంగళవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. పశు పోషకులు జీవాలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని డాక్టర్ సురేశ్ సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు, వైద్యుడు సుధీర్ గౌడ్, గోపాలమిత్ర పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ధర్పల్లిలో పర్యటిస్తున్న మలేరియా అధికారి

ధర్పల్లి, నవంబర్ 5: డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ సూచించారు. ధర్పల్లిలో ఆయన మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులు, ఆరోగ్య సిబ్బంది, ప్రజలకు పలు సూచనలు చేశారు. దోమలు ప్రబలకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నివారణ మందు పిచికారీ చేయించాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరవింద్, పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్, సబ్‌యూనిట్ అధికారి రాజేందర్, సూపర్‌వైజర్లు భూలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది రమేశ్, సుమలత, ఆశవర్కర్లు కళ్యాణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

రుద్రూర్, నవంబర్ 5: మండలంలో రోడ్ల నిర్మాణానికి కోటీ ఎనభై లక్షల రూపాయలు మంజూరైనట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ మేరకు వారు నిధులను మంజూరు చేయించిన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తోట అరుణ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ నారోజి గంగారాం, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు తోట సంగయ్య, నాయకులు బాలరాజు, కొండల్‌వాడీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

సుభాష్‌నగర్, నవంబర్ 5: నాగుల చవితి పర్వదినాన్ని మహిళలు మంగళవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక శుద్ద చవితిన వచ్చే నాగులచవితిని పురస్కరించుకొని పుట్టల్లో ఆవుపాలు, చలిమిడి తదితర పదార్థాలను నివేదించి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో నాగేంద్రుడు ఆ కుటుంబాలకు అనారోగ్యం, అరిష్టాలు కలగకుండా రక్షిస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

సంతాన నాగమ్మ ఆలయంలో..

బోధన్, అక్టోబర్5: పట్టణంలోని ఏకచక్రనగర్‌లో ఉన్న సంతాన నాగమ్మ ఆలయంలో నాగుల చవితి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి పుట్టలో పాలుపోసి పూజలు చేశారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist. Nizamabad** agreed to accord Loan to **Borrower: Bamani Purushotham** alias **Gundila Purushotham S/o Bamani Shankar**, Age 51 Yrs, Occ: Business, R/o H.No.5-77, Velmal (V) Nandipet (M), Nizamabad (Dist) on mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF PROPERTY

The Open Plot No.(Nil), Lies in Sy No.1485 situated at Velmal Village, Nandipet Mandal, Nizamabad District admeasuring 454.00 Sq. Yds or 379.54 Sq.Mtrs within the limits of Gram Panchayat Velmal, Regn.District: Nizamabad and Registration Sub Dist Armoor. **Bounded As Below: North:** Plot of B.N.Pedda Gangaram, **South:**Road, **East:** Neighbour's Plot, **West:** Nala.

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:9848094409

ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకురావాలి

భీమ్‌గల్‌లో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్

భీమ్‌గల్, నవంబర్ 5: తేమ శాతం 17 లోపు ఉండేలా ఆరబెట్టిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ సూచించారు. మండలంలోని బాబాపూర్, బడాభీమ్‌గల్, చేంగల్, పల్లికొండలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్డీవో సాయాగౌడ్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. 'ఏ' గ్రేడ్ దొడ్డు రకానికి రూ.2320, సన్న రకానికి రూ.2320తో పాటు అదనంగా రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ షబ్బీర్, ఏవో వంశీకృష్ణ, ఏఈవో భార్గవ్, ఐకేపీ ఏపీఎం రవీందర్, సెర్ప్ అధికారులు కుంట శ్రీనివాస్, పురాత నరేశ్, రఘుపతి, సాయిలు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొదిరే స్వామి, డీసీసీ కార్యదర్శి కుంట రమేశ్, ఎస్టీసెల్ అధ్యక్షుడు గోపాల్‌నాయక్, వీవోఏ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ముప్కాల్, నవంబర్ 5: వేంపల్లి గ్రామంలోని వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ జక్క రాజేశ్వర్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బద్దం నర్సారెడ్డి, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నందిపేట్, నవంబర్ 5: మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో వారు మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, ఆటో కార్మికులు, నిరుద్యోగులను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని అన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ గతంలో రూ.44 లక్షలను గ్రంథాలయం భవన నిర్మాణం కోసం అప్పటి ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డితో మాట్లాడి అప్పటి చైర్మన్ ఎల్ ఎంబీ రాజేశ్వర్ కేటాయించగా కాంగ్రెస్ నాయకులు తామే ఇచ్చామని ఇప్పుడు గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మండలానికి కేటాయించిన రూ.40 కోట్ల ఎస్డీఎఫ్ నిధులు, రూ.25 కోట్ల సీడీపీ నిధులు, రూ.10 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులను మంజూరు చేస్తే మండలంలో చాలా అభివృద్ధి పనులు చేపట్ట వచ్చని అన్నారు. సమావేశంలో నాయకులు మురళి, శ్రీను, ప్రవీణ్, పాషా, సంతోష్, రాజేందర్, సాగర్, అశోక రాజ్‌కుమార్, సతీశ్, స్వామి, శేఖర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **ఎస్సారెస్పీకి ఇన్‌ఫ్లో 278.649 టీఎంసీలు-** మోర్తాడ్, నవంబర్ 5: ఎస్సారెస్పీలోకి జూన్ 1 నుంచి ఈనెల 5వరకు ఇన్‌ఫ్లో 278.649 టీఎంసీలు రాగా, 205.548 టీఎంసీల అవుట్‌ఫ్లో కొనసాగింది. కాకతీయ కాలువకు 34.433 టీఎంసీలు, సరస్వతీకాలువకు 2.569, లక్ష్మీ కాలువకు 0.784, ఆర్‌సీ గేట్ల ద్వారా గోదావరిలోకి 108.369, ఎస్కేప్‌గేట్ల ద్వార 9.278, అలీసాగర్ ఎత్తిపోతలకు 0.119, గుత్ప ఎత్తిపోతలకు 0.162, మిషన్‌భగీరథకు 3.153, వరదకాలువకు 40.245టీఎంసీల అవుట్‌ఫ్లో కొనసాగింది.
- **బాల్‌బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం ప్రారంభం-** మోర్తాడ్, నవంబర్ 5: ఈనెల 8 నుంచి 11 వరకు హన్మకొండలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొననున్న జిల్లా బాలికల జట్టుకు మోర్తాడ్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం శిక్షణ శిబిరాన్ని హెచ్ఎం ప్రభాకర్ ప్రారంభించారు. ఈనెల 7వరకు శిక్షణ కొనసాగుతుందని బాల్‌బ్యాడ్మింటన్ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి శ్యామ్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, రవీందర్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.
- **బదిలీపై వెళ్లిన ఎంఈవోకు వీడ్కోలు-** వేల్పూర్, నవంబర్ 5: బదిలీపై వెళ్లిన ఎంఈవో వనజారెడ్డికి నూతన ఎంఈవో రేణుక ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీడీవో రాధాకిషన్, తహసీల్దార్ సంతోష్ హాజరై మాట్లాడారు. అనంతరం వనజను సత్కరించారు. ఉపాధ్యాయులు రాజన్న, మల్లేశ్, దేవానందం, నర్సింహారావు పాల్గొన్నారు. వనజారెడ్డిని ఎమ్మార్సీలో పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సన్మానించారు.
- **నగరంలో కమిషనర్ పర్యటన-** కంఠేశ్వర్, నవంబర్ 5: నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్ మంగళవారం నగరంలోని పలు డివిజన్లలో పర్యటించారు. ఆయా డివిజన్లలో శానిటేషన్ పనులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.
- **విద్యార్థులకు ఆర్థిక సాయం-** ఆర్మూర్‌టౌన్, నవంబర్5: మండలంలోని పిప్రి ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిది మంది విద్యార్థులకు సుంకం భూషణ్ మంగళవారం ఆర్థిక సాయాన్ని అందజేసినట్లు హెచ్ఎం విజయ్ కుమార్ తెలిపారు.
- **ఆచూకీ కనిపెట్టండి-** ఆర్మూర్‌టౌన్, నవంబర్5: దుబాయ్‌లో తప్పిపోయిన మోడెగాం వాసి సురేశ్ ఆచూకీ కనిపెట్టి స్వదేశానికి రప్పించాలని కోరుతూ ప్రవాస భారతీయుల హక్కులు సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నరసింహానాయుడుకు పట్టణంలో మంగళవారం బాధిత కుటుంబ సభ్యులు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆయన ఇండియన్ ఎంబసీకి సమాచారం అందిస్తానని హామీ ఇచ్చారు.
- **విద్యార్థులకు అవగాహన -** ముప్కాల్, నవంబర్ 5: స్థానిక కేజీబీవీ విద్యార్థులకు మంగళవారం పోలీసులు ఆన్‌లైన్ మోసాలు, మానవ అక్రమ రవాణా, బాలికల సాధికారత, గుడ్‌టచ్‌బ్యాడ్‌టచ్ తదితర అంశాలపై ఏఎస్సై సురేశ్, మహిళా కానిస్టేబుల్ రమణి అవగాహన కల్పించారు. ఎస్‌వో వినోద, సిబ్బంది పాల్గొన్నారు.
- **పశువులకు టీకాల పంపిణీ** -మాక్లూర్, నవంబర్ 5: అడవి మామిడిపల్లిలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సిన్ వేసినట్లు వైద్యులు కిరణ్ దేశ్‌పాండే, ఉమామహేశ్వర్ తెలిపారు. వీఎల్‌వో వినీత, జేవీవో కల్యాణి, పాషా, శ్రీనివాస్, సుధీర్, గంగాధర్ సిబ్బంది పాల్గొన్నారు.
- **యువకుడి అదృశ్యం-** ఎడపల్లి, నవంబర్ 5: జైతాపూర్ గ్రామంలో ఓ యువకుడు అదృశ్యమయ్యాడు. ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జైతాపూర్ గ్రామానికి చెందిన సత్య సాయి (19) డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం సాయంత్రం ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. తండ్రి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.
- **సుభాష్ పత్రీజీ జన్మదిన వేడుకలు-** నందిపేట్, నవంబర్5: పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూమెంట్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు సుభాష్ పత్రీజీ జన్మదిన వేడుకలను ఈనెల 11వరకు నిర్వహించనున్నట్లు ఆసంఘం నాయకుడు సాయికృష్ణారెడ్డి తెలిపారు. 5వ రోజు డొంకేశ్వర్ మండలం నూత్‌పల్లిలో ధ్యాన దంపతులు శివ పిరమిడ్ ధ్యాన మందిర నిర్మాణ కర్తలు చింతల సంతోష్ పల్లవి ఆధ్వర్యంలో పత్రీజీ జయంతి వేడుకలను నిర్వహించారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT NIZAMABAD.
ARB/Dispute No.201 of 2024

Between:
Chaitraratha Chits Pvt.Ltd., Kamareddy Br. ...Disputant
And
MR. NANDARAM SAYA GOUD & others ... Opponents

NOTICE

To,
Opponent No.2
2. KONAIAHGARI RAMA KRISHNA REDDY S/O. K. GOPAL REDDY, Age: 43 Years, Occ: Business, R/o.H.No. 1-1-43, Vinayaknagar, Nizamabad, Dist. Nizamabad.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Summons were issued to you, but you have failed to receive the same. The above Dispute is Posted on **20-11-2024** for your appearance. On that day you have to appear in person at **10-00 A.M.** before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT NIZAMABAD.
ARB/Dispute No.200 of 2024

Between:
Chaitraratha Chits Pvt.Ltd., Kamareddy Br. ...Disputant
And
Mr.ABBAGONI PRASHATH GOUD & others ... Opponents

NOTICE

To,
Opponent No.2
1. VARNI VENKAT GOUD, S/O. A.RAMA GOUD, Age 45 Years, Occ: Business, R/o. H.No.3-86, Vill: Jalalpur, Mdl: Varni, Dist. Nizamabad
Opponent No.6
6. VARNI GANGADHAR GOUD S/o. A.RAMAGOUD, Age: 52 Years, Occ: Business, R/o. H.No.4-65, Vill: Jalalpur, Mdl:Varni, Dist. Nizamabad.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Summons were issued to you, but you have failed to receive the same. The above Dispute is Posted on **20-11-2024** for your appearance. On that day you have to appear in person at **10-00 A.M.** before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT NIZAMABAD.
ARB/Dispute No.208 of 2024

Between:
Chaitraratha Chits Pvt.Ltd., Kamareddy Br. ...Disputant
And
Mr.MAMIDI BHASKAR & others ... Opponents

NOTICE

To,
Opponent No.4
4. UMMAEDA SURESH S/o. U.SHIVA GANGARAM, Age 38 Years, Occ: Business, R/o. H.No.3-6/1, Vill. Kalladi, Mdl: Makloor, Dist. Nizamabad.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Summons were issued to you, but you have failed to receive the same. The above Dispute is Posted on **20-11-2024** for your appearance. On that day you have to appear in person at **10-00 A.M.** before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATO